# ఫిన్లాండ్ లో విద్యావ్యవస్థ ఆధ్యయన యాత్ర

- నేలకొండపల్లి యంఈవో చలపతిరావు కు అవకాశం
- 40 మంది బృందం కు ప్రతినిధిగా నియామకం
- ఏప్రిల్ 20 నుంచి 24 వరకు ఫిన్లాండ్లో పర్యటన



**నేలకొండపల్లి, మార్చి 29 ప్రజాజ్యోతి:** ఫిన్లాండ్ లో విద్యా వ్యవస్థ ను అధ్య యనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ ను పరిశీలించేందుకు 40 మందిని ఎంపిక చేసింది. రాష్ట్ర విద్యా పరిశీలకులు బృందంలో ఖమ్మం జిల్లా, నేలకొండ పల్లి మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు కు అవకాశం కల్పించారు. రాష్ట్రంలోని 40 మంది బృందం కు టీమ్ లీడర్ గా ఎంపిక చేశారు. ఫిన్లాండ్ లో నూరు శాతం విద్యా ఎలా సాధ్యమవుతుంది. ప్రపంచ ఉత్తమ పద్ధతులను అవలంభిస్తున్న ఫిన్లాండ్ పద్ధతులను 2. తెలుసుకునేందుకు రాష్ట్రంలోని వివిధ

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
సోమవారం | 30 | మార్చి | 2026 | పేజీలు : 4






# రైస్ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యంతో మహిళ మృతి

**వరిపొట్టు మీద పడి ఊపిరాడక మహిళ కూలీ మృతి**

**మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారాకో**

# సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృతి





**సత్తుపల్లి, మార్చి29 (ప్రజాజ్యోతి)** సరదా కోసం ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన పట్టణం లోని ఆదివారం ఎన్టీఆర్ కాలనీలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం ఇద్దరు బాలురు సత్తుపల్లి లోని యన్టీఆర్ నగర్ కు చెందిన ఒంటెపూడి దేవా(12), స్థానిక యన్టీఆర్ నగర్ హైస్కూల్ నందుఏడోతరగతిచదువుతున్నాడు.వేంసూరు మండలం కుంచపర్తి గ్రామానికి చెందిన వంగూరి నాగబాబు (13), సత్తుపల్లి పట్టణంలో యన్టీఆర్ నగర్ లో అమ్మమ్మ వాళ్ళ ఇంటి వద్ద ఉంటున్నాడు.ఆదివారం స్కూల్ కి సెలవు కావడంతో గేదెలు మేపేందుకువెళ్లారు. మెట్టాంజనేయ స్వామి గుడికి దగ్గరలో ఉన్న క్వారీ గుంతలో సరదాగా ఈత కొట్టడానికి నీళ్ళలో దిగి ప్రమాద వశాత్తు నీళ్ళలో జారిపడి మునిగి చనిపోయారు. వెంటనే సమాచారం అందుకున్న సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ యండి రెహానా కమల్ ,అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని, గజ ఈత గాళ్ళను రంగంలోకి దింపి, చనిపోయిన ఇద్దరు బాలుర మృత దేహాలను వెలికి తీశారు. మిట్ట మధ్యాహ్నం అకస్మాత్తుగా ఇద్దరు బాలురు ప్రమాదవశాత్తు నీళ్ళలో మునిగి చనిపోవడంతో,సత్తుపల్లి మున్సిపల్ పరిధిలోని యన్టీఆర్ నగర్ లోవిషాదఛాయలుఅలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఖమ్మం టిడిపి కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశంపార్టీ 44 వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా కార్యాలయంలో ఘనంగా ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది, ముందుగా కార్యాలయం లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కార్యాలయంలో తెలుగుదేశంపార్టీ జెండా ఆవిష్కరించి



మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ 1982 లో తెలంగాణ గడ్డపై హైదరాబాద్ నడిబొడ్డున ఎంతో పటిస్తాత్మకంగా పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల కొరకు

మిగతా 2 లో...

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కూసుమంచి లో ఉచిత కంటి వైద్య శిబిరం

- డ్రైవర్లకు కంటి చూపు ఎంతో కీలకం. సిఐ సంజీవ్
- కూసుమంచి ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి పరీక్షలు
- శివ ఆప్టికల్స్ ఆధ్వ ర్యంలో వందల మందికి కంటి పరీక్షలు
- గ్రామ సర్పంచ్ సమ క్షంలో కంటి వైద్య శిబిరం




**పాలేరు ఆర్.సి మార్చి 29 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పర్యవేక్షణలో శివ ఆప్టికల్స్ ఆధ్వర్యంలో ఆదివారం కూసుమంచి ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి పరిసర గ్రామాల ప్రజలు, ముఖ్యంగా డ్రైవింగ్ వృత్తిలో ఉన్న వారు పెద్ద సంఖ్యలో హాజరై తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి

మిగతా 2 లో...

## ఫిన్లాండ్ లో విద్యావ్యవస్థ ఆధ్యయన యాత్ర

(మొదటి పేజీ తరువాయి...)

పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వం అవకాశం కల్పించారు. దీని ద్వారా వారి వృత్తి పరమైన మర్యాలను పెంపోందించటం కోసం ఫిన్లాండ్ పర్యటన ను ఖరారు చేశారు. విద్యా శాఖ నుంచి డైరెక్టర్ జీ.రమేష్, డీఈఓ ల నుంచి సంగారెడ్డి జిల్లా డీఈవో ఎస్. వెంకటేశ్వర్లు, సమగ్ర శిక్ష కార్యాలయం ఎస్పీడీ శిరిష, మండల విద్యాశాఖాధికారుల నుంచి నేలకొండపల్లి మండల విద్యాశా ఖాధికారి బీ.చలపతిరావు ను ప్రతినిధులుగా నియమించారు. ఈ బృందం ఫిన్లాండ్ లో ఏప్రిల్ 20 నుంచి 24 వరకు పర్యటిస్తారు. అందులో రెండు రోజుల పాటు ఫిల్ ల్యాండ్ యూనివర్శిటీ లో ట్రైనింగ్ తీసుకుంటారు. మరో రెండు రోజుల పాటు పలు పాఠశాలలో భోధన ను పరిశీలించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా పరిశీలకుల ప్రతినిధిగా నియమితులైన "నేలకొండపల్లి యంఈవో చలపతిరావు మాట్లాడారు...రాష్ట్రంలో విద్యా ను మరింత బలోపేతం చేసేందుకు 40 మందిని ఫిన్లాండ్ పర్యటన కు పంపిస్తున్నట్లు తెలిపారు. అక్కడి విధానాలను క్షేత్ర స్థాయి లో తెలుసుకుని రాష్ట్రంలో మా ర్పులు, చేర్పులు చేసేందుకు పరిశీలించనున్నట్లు తెలిపారు. పర్యటన బృందం కు ప్రతినిధి గా ఎంపిక చేయటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

## ఖమ్మం టిడిపి కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి...)



ఈ పార్టీని స్థాపించారని స్థాపించిన తొమ్మిది నెల ల్లోనే పార్టీని అధికారం లోకి తీసుకొచ్చి పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేయడం మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, కిలో రెండు రూపాయలు బియ్యం, వృద్ధులకు పింఛన్, ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజాదారణ పొందిన పార్టీ అని కొనియాడారు నేటికి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు పలు రాష్ట్రాల్లో ఘనంగా జరుగుతున్నాయని అన్నారు,అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ కూడలిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పాదయాత్రగా బయలుదేరి నివాళులర్పించారు,అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి (LED) స్క్రీన్ ద్వారా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు ల స్పీచ్ తిలకించడం జరిగింది, అనంతరం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,కార్యక్రమానికి వచ్చిన సీనియర్ నాయకులకు హడ్ హక్ కమిటీ సభ్యులు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కి శాలువాలతో సత్కరించి ఘన సన్మానం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కేతినేని హరీష్,వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య,వనమ వాసు, మంద వెంకటనారాయణ, మందడపు సుధాకర్, మండపూడి శ్రీనివాస్,గుండెపిన్ని నాగేశ్వరరావు,చింతనిప్పు నాగేశ్వరరావు, మీగడ రామారావు, రాజరాజేశ్వరి, మేకల సత్యవతి, చలసాని ఝాన్సీ, నల్లమల రంజిత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అంకమ్మ తల్లి జాతర





**కల్లూరు, మార్చి 29 : ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపల్ కప్పల బంధం గ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, పూజలు నిర్వహించి, అన్నదానంలో భాగస్వాములయ్యారు. కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కౌన్సిలర్లు జిల్లెల్ల స్వాతి, భాస్కర్ రెడ్డి, బీరవల్లి మాధవ్, ఉబ్బన రాంబాబు, దాసరి సుధారాణి, యాస నాగమణి శ్రీకాంత్, లక్ష్మీపురం సర్పంచ్ బానోతు రవీందర్ నాయక్, గుగులోతు ఉమా రాణి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు దామల రాజు వేము దినకర్ ఉబ్బన దేవ దాసు కిష్టంశెట్టి కొండలు, పాల్గొన్నారు. గ్రామ నాయకులు, పెద్దలు పాల్గొని, అంకమ్మ తల్లిని దర్శించుకున్నారు.





# రైస్ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యంతో మహిళ మృతి

### వరిపొట్టు మీద పడి ఊపిరాడక మహిళ కూలీ మృతి

### మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారాకో

**నేలకొండపల్లి, మార్చి 29 ప్రజా జ్యోతి:** నిబంధనలు పాటించకపోవటంతో రైస్ మిల్లు లో ఓ నిండు ప్రాణం పోయింది. యాజమాన్యం నిర్లక్ష్యం వలన జరిగిన ప్రమాదంలో మహిళ కూలీ మృతి చెందింది. యాజమాన్యం స్పందించకపోవటంతో బంధువులు రాస్తాకారో నిర్వహించారు. మిల్లు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం వద్ద ఉన్న అరుణాచల రైస్ మిల్ లో ఆదివారం మహిళ కూలీ మృతి చెందింది. కూసుమంచి మండలం లోని జక్కేపల్లి గ్రామానికి చెందిన పప్పుల కళ్యాణి (34) అనే మహిళ రైస్ మిల్లు లో రోజు వారీ కూలీ పనులకు వెళ్తుంది. ఆదివారం 'మిల్లులో వరి పొట్టు తీసేందుకు పనులు చేస్తుండుగా పొట్టు మొత్తం ఒక్కసా



రిగా ఆమె పై పడింది. అక్కడే ఉన్న సహచర కూలీలు కాపాడేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే ఊపిరాడక అపస్మారక స్థితికి చేరింది. కొంత మంది ఆమే కు సీఆర్పీ చేసి...నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో వైద్యం కోసం తీసుకొచ్చారు. కానీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతి పై మిల్లు యాజమాన్యం స్పందించకపోవటంతో ఆగ్రహించిన బంధువులు, కుటుంబ సభ్యులు నేలకొండపల్లి ప్రధాన సెంటర్ లో రాస్తారాకో నిర్వహించారు. మిల్లు యాజమాన్యం పై తగిన చర్యలు తీసుకోవాలని..మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వీరికి సీపీఎం మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి, సీపీఐ జిల్లా నాయకులు కర్నాటి భానుప్రసాద్ తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని ఆందోళనకారుతో చర్చించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాజేశ్వరపురం లోని రైస్ మిల్లు లో గతంలో కూడ ప్రమాదాలు జరిగినట్లు తెలుస్తుంది. రైస్ మిల్లు యాజమాన్యం నిబంధనలు పాటించటం లేదని...వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కూసుమంచి లో ఉచిత కంటి వైద్య శిబిరం

(మొదటి పేజీ తరువాయి...)

హాజరైన సిఐ సంజీవ్ మాట్లాడుతూ, డ్రైవింగ్ వృత్తిలో ఉన్న వారికి కంటిచూపు చాలా కీలకమని అన్నారు. వాహనం నడిపే సమయంలో కంటి చూపు స్పష్టంగా లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన తెలిపారు. అందువల్ల డ్రైవర్లు మరియు సాధారణ ప్రజలు తరచుగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా అవసరమని పేర్కొన్నారు.శిబిరంలో పాల్గొన్న వైద్య నిపుణులు వచ్చిన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, సలహాలు అందించారు. కొంతమందికి కంటి సమస్యలు గుర్తించి వారికి తగిన చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. అలాగే కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, కంటి సంరక్షణకు పాటించాల్సిన జాగ్రత్తలను కూడా వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొండా క్రిష్ణవేణి హాజరై మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని ఆమె తెలిపారు. ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ముఖ్యంగా కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కంటి సమస్యలు ఉన్నవారు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని, ప్రభుత్వము మరియు సేవా సంస్థలు నిర్వహించే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా డ్రైవర్లు మరియు వాహనదారులు కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, కంటి ఆరోగ్యం కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. శిబిరంలో డ్రైవర్లు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి మందులు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది సహకరించారు.కంటి ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యమని, ముఖ్యంగా డ్రైవింగ్ వృత్తిలో ఉన్న వారు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడుతున్నాయని ఆయన తెలిపారు.



# కనీస విద్యను నేర్పించటమే అమ్మకు అక్షరమాల లక్ష్యం

- రాష్ట్ర వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ భాస్కర్



**నేలకొండపల్లి, మార్చి 29 ప్రజా జ్యోతి** :చదువు మధ్యలో మానేసిన వారికి కనీస విద్య ను నేర్పించటమే అమ్మకు అక్షరమాల లక్ష్యమని రాష్ట్ర వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ భాస్కర్ పేర్కొన్నారు. మండలం లోని ఆరెగూడెం, ఆచార్లగూడెం,గువ్వలగూడెం తదితర గ్రామాలలో ఆదివారం జరిగిన ఉల్లాస్ 2026 అభ్యాసకుల పరీక్ష సెంటర్ల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఖమ్మం జిల్లాలో 20 మండలాలలో 29, 922 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 మండలాలలో 19,194 మంది అభ్యాసకులు ఉన్నట్లు తెలిపారు. వీరికి నిర్వహించిన పరీక్షలువిజయవంతమైయ్యాయని పేర్కొన్నారు. 15 ఏళ్ల నుంచి 45 ఏళ్ల లోపు వారు చదువును మధ్యలో మానేసిన వారికి కనీస విద్య ను అందించాలనే 'లక్ష్యంతో ప్రభుత్వం కార్యక్రమం ను రూపొందించినట్లు తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమం ను విజయవంతం చేసేందుకు ఐకేపీ, విద్యాశాఖ అధికారులు విశేషంగా కృషి చేశారని తెలిపారు. అమ్మకు అక్షరమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కార్యచరణ నూ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓపెన్ స్కూల్ సోసైటీ కో-ఆర్డినేటర్ మంగపతి, నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, మండల ఐకేపీ కో-ఆర్డినేటర్ సురేందర్,కోలేటి సుజాత ,ఆయా పంచాయతీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి మార్చి29(ప్రజా జ్యోతి )**తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా, సత్తుపల్లి పట్టణంలోని అడపా సత్యనారాయణ వీధిలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించినారు. సత్తుపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు వినుకొండ రమేష్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వీట్స్ పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోట్రూ వెంకట రామారావు ,కంచర్ల వెంకటేశ్వరరావు మల్లూరు మోహన్,రాచర్ల మోహన్ రావు రాచర్ల చంద్రశేఖర్, చల్లగుండ్ల అప్పారావు సుగ్గల నాగేశ్వరరావు, రాము,ఉండవల్లి శ్రీకాంత్,కొంగల. చెన్న కేశవ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరక్ష ఆరోగ్య ఆస్పటల్ వారి ఉచిత శిబిరం





**చింతకాని మర్చి 29ప్రజాజ్యోతి ప్రతినిధి:**మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని గ్రామ సర్పంచ్ తాళ్ళూరి స్వప్న ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీరక్ష ఆరోగ్య వారి బృందం ఆరోగ్య యాత్ర నిర్వహించి ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించారు.ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పలు సూచనలు చేసారు.యువత , డ్రగ్స్ మధ్యపానం, పొగాకు, వీటికి దూరంగా ఉండాలని. ఇవి తీసుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఇతర అనారోగ్యమైన సమస్యలు ఉంటే తమ ఆస్పత్రికి రాగలరని తెలియజేశారు.మరియు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం శ్రీ రక్ష హాస్పిటల్ బృందం వారు అంబటి వెంకటేశ్వరరావు జగన్నాధపురం గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ పాలకవర్గానికి, గ్రామ పెద్దలకి ఘనంగా సన్మానం చేశారు.మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటివెంకటేశ్వరరావు,మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, గ్రామ సర్పంచ్. తాళ్లూరి స్వప్న,ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి, గ్రామ శాఖ అధ్యక్షులు. వార్డు సభ్యులు తోటకూరి హరీష్, కాశీమల, శ్రావణ్, చిర్ర మల్లేశ్వరి,కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి రమేష్ , తోటకూరి నరసింహారావు, సైదేశ్వర రావు,గ్రామ శాఖ అధ్యక్షుడు అరువురి వెంకటేశ్వర్లు, శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ షేక్ ఏడుకొండలు,( అడ్వకేట్ ) బిక్షాల తిరుమల రావు,గ్రామ ప్రజలు,శ్రీరక్ష ఆరోగ్య యాత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని లో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు



**చింతకాని మర్చి 29ప్రజాజ్యోతి ప్రతినిధి :**ఆదివారం నాడు చింతకాని తెలుగు దేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు పార్టీ కార్యాలయము నందు ఘనంగా జరిగినది ముందుగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు నన్నక గోపాలరావు ఎగరవేసినారు తర్వాత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది ఆ తదుపరి 44వ ఆవిర్భావ కేకుని మండల అధ్యక్షులు తేలుకుట్ల శ్రీనివాస రావు కట్ చేసి మిఠాయిలు కార్యకర్తలకు అందజేశారు తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు క్రియాశీలకంగా పనిచేస్తున్న సీనియర్ నాయకులు మల్లెల సత్యనారాయణ కూచిపూడి సుధాకర్ నున్న తాజుద్దీన్ గంట సత్యనారాయణ పెంట్యాల రామారావు నన్నక గోపాలరావు లకు మరియు ముఖ్య కార్యకర్తలు జక్కి వీరబాబు మేకల వీరబాబు పోనాటి పరిధి బాబు లను ఘనంగా సన్మానించినారు అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం పార్టీ ప్రాముఖ్యత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పార్టీ విధానాలు బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు షెడ్యూల్ కులాలకు షెడ్యూలు తెగలకు మహిళలకు తెలుగుదేశం పార్టీ అందించిన పథకాలు సేవలు గురించి మండల అధ్యక్షుడు తేలు కుంట్ల శ్రీనివాసరావు వివరించారు అనంతరం ముఖ్యమైన తీర్మానాల్ని ఆమోదించడమైనది ప్రభుత్వం మార్కె షెడ్ ద్వారా రైతులు వద్ద ఉన్న మొక్కజొన్నలన్నింటిని కొనుగోలు చేయాలని ఎలాంటి షరతులు పరిమితులు లేకుండా మొక్కజొన్నలు వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడం అయినది అలాగే రెండో విడత ఇందిరమ్మ గృహాలు తెలుగుదేశం పార్టీలో ఉన్న నిరుపేదలకు అర్హత కలిగిన వారికి కేటాయించాలని తీర్మానించడం అయినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నన్నక రామారావు మైనార్టీ సెల్ పటాన్ సొంద్ ఎస్ కే జానీ మియా పొనుగోటి బాబు కూచిపూడి సతీష్ బండి ప్రసాద్ బండి వెంకటేశ్వర్లు తాళ్లూరి శేషయ్య పగిడిపల్లి పానకాలు పసుపులేటి శ్రీనివాసరావు సామినేని అప్పారావు కూచిపూడి ఉమారావు గురజాల మాధవ కిషోర్ చౌదరి చెడి లక్ష్మీప్రసాద్ పొనుగోటి మోహన్రావు తాళ్లూరు రాము కిలార్ గోపి తాళ్లూరు వెంకటేశ్వర్లు ముప్పాళ్ళ నారాయణ తదితర కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## విద్యార్థి ఎస్ఎస్ సి మెమో పోయింది దొరికిన వ్యక్తులు ఇవ్వగలరు

- బలవంతపు కరుణాకర్ కోమాట్లగూడెం గ్రామం





**చింతకాని మర్చి 29ప్రజాజ్యోతి ప్రతినిధి :**చింతకాని మండలం కోమాట్లగూడెం గ్రామానికి చెందిన వ్యక్తిని నా పేరు బలవంతపు కరుణాకర్ నా పదవ తరగతి లాంగ్ మెమో పోయినది దొరికినవాళ్ళు ఇవ్వగలరు. బలవంతపు కరుణాకర్ నైనా నేను కోమాట్లగూడెం గ్రామం నుంచి 25:02:2026తేది నా చింతకాని ఆటోలో వస్తుండగా మార్గం మధ్యలో నేను నా పదవ తరగతి లాంగ్ మెమో (Roll No:2431115800)పోయినది అది నా భవిష్యత్ కు చెందినది కావున దొరికిన వాళ్ళు ఈ నెంబర్9959119978 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు అని కోరుతూన్నాను.

## చిన్నారి తేజశ్రీను అశిర్వదీంచిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల



**చింతకాని మర్చి 28ప్రజాజ్యోతి ప్రతినిధి :**నరసింహపురం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు జల్లి ఉపేందర్ సుమలతల కుమార్తె తేజశ్రీ ఓణీల వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ లింగాల కమల్ రాజు మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు మాజీ ఎంపీపీ కొనుగోటి రత్నాకర్ రైతు సంఘం నాయకులు గడ్డం శ్రీనివాస్ నన్నక నరసింహారావు నన్నక గోవిందరావు పటేటి గోపయ్య లోయ మల్లేష్ వైస్ సర్పచు దొడ్డ వీరబాబు జానపాటి శంకర్ పటేల్ శ్రీకాంత్ బండ్ల బబ్లీ పటేట్ యాదగిరి జానపాటి పానకాలు నన్నొక పెద్ద నరసింహారావు ఆకులు చంద్రయ్య జలగబోయిన కృష్ణ పాల్గొన్నారు

## అమ్మ పౌండేషన్ చైర్మన్ ను మర్యాద పూర్వంగా కలిసిన ప్రొద్దుటూరు గ్రామస్థులు



**చింతకాని మర్చి 29ప్రజాజ్యోతి ప్రతినిధి** మధిర లోని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో ఈరోజు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ మల్లు నందిని ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య, ప్రొద్దుటూరు గ్రామ ఉప సర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి, ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య,మాజీ సర్పంచ్ శ్రీ తుడుం రాజేష్ శ్రీ రెళ్ల గోపి గారు శ్రీ పెంట్యాల నరసింహారావు అలాగే ప్రొద్దుటూరు గ్రామ పంచాయతీ గుమస్తాగా పనిచేస్తున్న శ్రీ రెళ్ళ గోపి గారు శ్రీ మల్లు నందినికి శుభలేఖను అందించి తన వివాహానికి రావలసిందిగా ఆహ్వానించారు.

## ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు



**సత్తుపల్లి మార్చి29(ప్రజా జ్యోతి)**క్రైస్తవుల ఉపవాస దీక్షల కాలంలో భాగంగా,మట్టల ఆదివారం వేడుకలను సిద్ధారం రోడ్ లోని బిలీవర్స్ చర్చ్ ప్రాంగణంలో,పాస్టర్ నందికోల యాకోబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో అలంకరించారు. క్రైస్తవ భక్తులు ఉపవాసాలు జరిపి,పాటలతో ప్రార్ధనలు జరిపించారు. పాస్టర్ మాట్లాడుతూ ఏసుప్రభు శిలువ మరణం ముందు, ఎరుషలేములో భక్తులు ఆయనకు ఖర్జూరం మట్టలు, వాటికి పూలు తయారు చేసి, ఆయన మీద ప్రేమ ను ఈ విధంగా వ్యక్తం చేస్తారంటూ తెలియజేశారు. ప్రేమకు సాదృశ్యంగా ఈ విధం గా తయారుచేసి,ఆయనపై భక్తిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయం లో చిన్న,పెద్ద మట్టలతో హోసన్న జయము,జయము తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య,జ్యోతి,సురేష్,మురళి,సుజాత,నాగ కుమారి, మురళి,సునీత,సురేష్,చింటూ,కమల,స్వామి,శిరీష,రవీందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## వస్త్రాలు బహుకరణ చేసిన ముత్తినేని







**చింతకాని మర్చి 29ప్రజాజ్యోతి ప్రతినిధి:**నాగలంచ గ్రామంలోని శ్రీ గజగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామి మరియు కోదండరామ స్వామి వారి దేవస్థాన నూతన కమిటీ చైర్మన్ గా ముత్తినేని వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆ దేవుని ఆశీస్సులు, ప్రతి ఒక్కరికి ఉండాలని కోరుకుంటూ.. వారు దేవాలయ కార్మికులకు నూతన వస్త్రాలు బహుకరణ చేశారు.వాహనం ఎత్తే 50 సభ్యులకి, దీటీఎత్తి పట్టుకునేవారు,10.వాచ్ మెన్లు , స్లీపర్స్, వాహన అలంకరణ కార్మికులకి సుమారు 70 మందిసభ్యులకి వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో.. నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య పాలకమండలి సభ్యులు వెచ్చ మంగయ్య, వేముల కృష్ణ,సిరిసాని రమణ ప్రసాద్, పడిశాల మైసయ్య వేటుకూరి శిరీష.గ్రామ పెద్దలు సిలివేరు సైదులు,కోమినేని వెంకటేశ్వరావు,తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

- కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలి
- సుప్రీంకోర్టు తీర్పుపై పార్లమెంట్ లో చర్చ జరపాలి
- బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు



**నేలకొండపల్లి, మార్చి 29: ప్రజా జ్యోతి:**
భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కును దళిత క్రైస్తవుల కు వర్తింపజేయడంలో జరుగుతున్న చారిత్రక అన్యాయంపై, సుప్రీంకోర్టు తీర్పు పై పార్లమెంట్లో చర్చ జరగాలని బీఎస్పీ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు డిమాండ్ చేశారు. నేలకొండపల్లి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేవలం మతం మారినంత మాత్రాన దళితులు ఎదుర్కొంటున్న సామాజిక వివక్ష, ఆర్థిక వెసులుబాటు తనం తొలగిపోవన్నారు , దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా కేవలం హిందూ దళితులకు మాత్రమే ఎస్సీ హోదాను పరిమితం చేశారని, ఆ తర్వాత 1956లో సిక్కులకు, 1990లో బౌద్ధులకు వర్తింపజేశారన్నారు.ప్రభుత్వం క్రైస్తవ దళితులను విస్మరించడం ఆర్టికల్ 14 (సమానత్వం), ఆర్టికల్ 15 (వివక్ష రహితం)లను ఉల్లంఘించడమేనన్నారు. ఆర్టికల్ 25 ప్రకారం ఒక వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించే హక్కు ఉందని, అతనికి రాజ్యాంగపరంగా అందాల్సిన సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. జీఓ ఎంఎస్ నం:341 ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో దళిత క్రైస్తవులను 'బిసి–సి' వర్గంగా గుర్తించారని, అయితే వీరికి అందుతున్న 1 శాతం రిజర్వేషన్ వారి జనాభా ప్రాతిపదికన ఏమాత్రం సరిపోదని, వీరికి పూర్తిస్థాయి ఎస్సీ హోదా కల్పించాల్సిన అవసరం ఉందని బాబురావు గుర్తు చేశారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికలో దేశవ్యాప్తంగా దళిత క్రైస్తవుల పరిస్థితి ఇతర ఎస్సీల కంటే హీనంగా ఉందని, మతంతో సంబంధం లేకుండా వారికి ఎస్సీ హోదా ఇవ్వాలని సిఫార్సు చేశారన్నారు. "ఎవరైనా వేరే మతంలోకి మారినప్పటికీ పుట్టకతో వచ్చే కులం మారబోదని పెళ్లయ్యాక కూడా అది అలాగే ఉంటుందని 13, ఫిబ్రవరి 2026 న అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇచ్చిందనే విషయాన్ని గుర్తు చేశారు." కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సుప్రీంకోర్టులో రివ్యూ కొటేషన్ దాఖలు చేయాలన్నారు.

## టేకులపల్లి కెసిఆర్ టవర్ వద్ద పేరుకు పోయిన చెత్త

- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**స్థానిక టేకులపల్లి కేసీఆర్ టవర్ నివాస సముదాయం వద్ద పారిశుధ్య నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైంది. ఎక్కడ చూసినా చెత్త కుప్పలు పేరుకుపోయి ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు వీధులను సరిగ్గా ఊడ్వడం లేదని,అధికారులు సైతం ఈ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.ప్రమాదకరంగా మారిన పరిస్థితులువీధి కుక్కల స్వైరవిహారం:బహిరంగంగా ఉన్న చెత్తను ఆహారం కోసం వీధి కుక్కలు,పశువులు చిందరవందర చేస్తున్నాయి. దీనివల్ల ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది.ప్రమాదాలకు పొంచి ఉన్న ముప్పు: కుక్కలు చెత్తను రోడ్ల పైకి లాగడం వల్ల పాదచారులు నడవడానికి,వాహనదారులు ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందిగా మారింది. ఇది రోడ్డు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆరోగ్య సమస్యలు: చెత్త నిల్వల వల్ల ఈగలు, దోమలు పెరిగిపోయి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని నివాసితులు భయపడుతున్నారు.ప్రజల డిమాండ్ "మేము పన్నులు చెల్లిస్తున్నా మా ప్రాంతంలో కనీస పారిశుధ్యం కరువైంది. అధికారులు వెంటనే స్పందించి ఈ చెత్తను తొలగించాలి. పారిశుధ్య కార్మికులు క్రమం తప్పకుండా వీధులను శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలి." అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.మున్సిపల్ ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి కేసీఆర్ టవర్ ప్రాంతంలో పారిశుధ్య పనులను పర్యవేక్షించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరుతున్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కారం కోరకు చర్యలు

**నేలకొండపల్లి, మార్చి 29 ప్రజా జ్యోతి:**స్థానిక మేజర్ పంచాయతీ లోని ఎస్సీ, బీసీ కాలనీ లో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు నేలకొండపల్లి మేజర్ పంచాయతీ 13 వ వార్డు సభ్యులు కొడిరెక్క వినోద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కాలనీ లో ఆదివారం నూతనంగా విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో నూతనంగా విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్సీ, బీసీ కాలనీ లో ఏళ్ల తరబడి విద్యుత్ సమస్య ను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కాలనీ ప్రజలకు విద్యుత్ వెలుగులు అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేసినట్లు తెలిపారు. తనకు సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు పంచాయతీ వార్డు సభ్యులు మన్నె సుప్రజా, కాలనీ యూత్ సభ్యులు మన్నె నరేష్, కాసాని సందీప్, చింతమళ్ల వెంకటేష్, కె,రమేష్, మహేష్, కొడిరెక్క శ్రీకాంత్ పాల్గొన్నారు.





## మట్ల ఆదివారం సందర్భంగా క్రైస్తవ సంఘస్తుల ర్యాలీ





**కల్లూరు మార్చి 29 ప్రజా జ్యోతి**మట్ల ఆదివారం సందర్భంగా మున్సిపాలిటీ పరిధి అంబేద్కర్ నగర్ సి ఎస్ ఐ చర్చి మరియు పునీత చిన్న తేరేజమ్మ సంగస్తులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఏసుక్రీస్తు ప్రాముఖ్యతను తెలియజేస్తూ పాటలు పాడుతూ, కరుణా, ప్రేమ దయా జాలి తో ప్రతి ఒక్కరిని గౌరవించాలని, యేసు క్రీస్తు ఈ లోకానికి రక్షకుడై వచ్చి ఉన్నాడని తెలియజేశారు. నజరేయుడైన యేసు క్రీస్తు ఈ లోకానికి వచ్చి 33 సంవత్సరాలు జీవించి లోకంలో పాపుల కొరకు తన ప్రాణాన్ని అర్పించిన విధానాన్ని ,తిరిగి పునరుద్దానుడై తన తండ్రి అయిన యెహోవా ఈ లోకమునకు పంపించిన కార్యములను నెరవేర్చుకుంటూ పాపుల రక్షణకై జీవించిన విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ చర్చ్ పాస్టర్ బి. భాస్కరరావు, పునీత చిన్న తేరాజమ్మ చర్చ్ ఫాదర్ సురేష్ జోషి, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.